క్లుప్తంగా

రైతులకు మేలు చేసిన వైఎస్ కుటుంబం

వీరవాసరం: రైతులకు నాడు, నేడు మేలు చేసింది వైఎస్సార్ కుటుంబమేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం రాయికుదురు సొసైటీలో రైతులకు రూ.39 లక్షల డివిడెండ్స్, వడ్డీ రాయితీ సొసైటీ కార్యాలయంలో గ్రంధి పంపిణీ చేసి మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి నాడు పాదయాత్ర చేసిన సమయంలో రైతుల కష్టాలను, ప్రజల కష్టాలను స్వయం చూసి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేశారని గుర్తు చేశారు.

కొనసాగిన దీక్ష

సాక్షి, భీమవరం: అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ చట్టంలో సవరణలు, బార్ కౌన్సిల్ తీర్మానాలను వ్యతిరేకిస్తూ భీమవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. వారం రోజులుగా కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాలు, దీక్షలు చేస్తున్నారు. సోమవారం దీక్షలో బీఎస్ఎస్వీ మూర్తి, మరెళ్ల నర్సింహమూర్తి, బేతపూడి లోకేష్, కుక్కల వినయ్ సాయినాథ్, గంటా చైతన్యకిరణ్ కూర్చున్నారు. వీరికి న్యాయవాదులు వేండ్ర శ్రీనివాస్, పులిచర్ల సునీల్, జవ్వాది సత్యనారాయణ, కంచిరాజు వెంకట్రావు, అల్లూరి శివాజీ రాజు, కొడమంచిలి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు బంగారు నేత్రాల సమర్పణ

ఆకివీడు: స్థానిక మాదివాడలో గంగానమ్మ, మద్దిరావమ్మ అమ్మవార్ల ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బంగారు నేత్రాలను త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, నాగేశ్వరి దంపతులు సోమవారం అందజేశారు. సుమారు 8 గ్రాముల బరువున్న నాలుగు నేత్రాలను రూ.54 వేల వ్యయంతో తయారు చేయించినట్లు మురళీ తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ కమిటీ కన్వీనర్ మోటుపల్లి సత్యనారాయణ, అర్చకులు కృష్ణకు అందజేశామని చెప్పారు.

పోస్ట్‌మెన్లకు సత్కారం

సాక్షి, భీమవరం: కేంద్ర ప్రభుత్వ శాఖల్లో కీలకమైన పోస్టల్ శాఖలో పోస్ట్‌మెన్ల సేవలు ముఖ్యమైనవని భీమవరం పోస్టల్ అసిస్టెంట్ సూపరింటిండెంట్ అల్లు సురేష్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, తపాలశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న భారత తపాలశాఖ వారోత్సవాలు ముగింపు సందర్భంగా సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ సెల్ ఫోన్, వెబ్ సైట్లు వచ్చిన తరువాత పోస్ట్ మెన్ విలువ తెలియడం లేదన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన పోస్ట్‌మెన్స్ బీవీఎస్ రవికుమార్, బి.సన్ని, బి.సూరిబాబు, కె.కోటేశ్వరరావు, బి.రాంబాబు, తాడి రమేష్, ఎం శ్రీధర్, వెంకటేశ్వరరావు, కె.వెంకన్న, వి.శివనందరావు, మల్లేశ్వరి, రాజేశ్వరి, డి.నాగేశ్వరరావు, ఎస్ వెంకటేశ్వరరావులను ఘనంగా సత్కరించారు.

దిశ యాప్‌తో నేరాల అదుపు

ఆకివీడు: మహిళలపై జరిగే నేరాలను అదుపు చేసేందుకు దిశ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని ఆకివీడు రూరల్ సీఐ కేవీవీఎస్ సత్యనారాయణ చెప్పారు. నేర నివారణకు దిశ యాప్ ప్రయోజనాలు, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై సోమవారం అవగాహన సదస్సు మండలంలోని దుంపగడపలోని వీవీగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె.సుజాత మాట్లాడుతూ విద్యార్థినులు తమ సమస్యల్ని ముందుగా అధ్యాపకులకు, ప్రిన్సిపాల్‌కు తెలియజేయాలని సూచించారు. ఎస్సై బీ.నాగబాబు, కళాశాల మహిళా సాధికార విభాగం, ఎన్ఎస్ఎస్, ఏంటీ రాగింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వరల్డ్ ఎనస్థీషియా డే

భీమవరం(ప్రకాశం చౌక్): వరల్డ్ ఎనస్థీషియా డేని ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్థీషియా భీమవరం బ్రాంచ్ సోమవారం భీమవరంలో ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ అధ్యక్షుడు కె.ప్రభాకర్ మాట్లాడుతూ ఎనస్థీషియా పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా 150 దేశాల్లో అక్టోబరు 16న ప్రపంచ మత్తు దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. రోగికి శస్త్రచికిత్స చేసేటప్పుడు నొప్పి తెలియకుండా ఇచ్చే వైద్యాన్ని అనస్థీషియా అంటారని పేర్కొన్నారు. దీన్ని మూడు రకాలుగా జనరల్, రీజనల్, లోకల్ అనస్థీషియాగా వర్గీకరించారని వివరించారు. పురిటి నొప్పులు తెలియకుండా గర్భిణులకు లేబర్ అనస్థీషియా ఇస్తారని తెలిపారు. కోవిడ్ సమయంలో మత్తు వైద్యులు అనేక మందికి వైద్య సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్థీషియా సెక్రటరీ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ నాగమల్లేశ్వరరావు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వినీల, జాయింట్ సెక్రటరీ కిషోర్, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

భీమవరం ప్రకాశంచౌక్: బాల్యవివాహాల నిర్మూలనను ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు సీహెచ్ కృపామణి అన్నారు. భీమవరం మెప్మా విభాగంలో పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో స్వయం సహాయక సభ్యులకు మహిళ చట్టాల పైనా, బాల్య వివాహ చట్టంపైనా సోమవారం అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సీహెచ్ నానిబాబు, మెప్మా సిబ్బంది, సమాఖ్య ఓటీలు, పట్టణంలో ఉన్న స్లమ్ సమాఖ్య ఆర్పీలు పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా భీమవరం పట్టణ అభివృద్ధి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీనివాస్



భీమవరం ఆరో వార్డులో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీనివాస్

భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరం పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆరో వార్డులో రూ.38 లక్షలతో అల్లూరి సీతారామరాజు విగ్రహం ప్రాంతంలో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రెయినేజీ, అదే వార్డులో రూ.28.50 లక్షలతో విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి సీఎస్ఎన్ కాలేజీ వరకు నిర్మించిన సీసీ రోడ్డును ఆయన సోమవారం ప్రారంభించారు. భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్టు ఎమ్మెల్యే శ్రీనివాస్ చెప్పారు. పట్టణంలోని ప్రతి వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేసి పట్టణ ప్రజలకు రోడ్ల సమస్యలు లేకుండా చేస్తున్నట్టు చెప్పారు. వార్డుల్లో శివారు ప్రాంతాలను సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. పట్టణంలో గత నాలుగేళ్లలో కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి చేశామని, ముందుముందు పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చి దిద్దుతామని వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, సీఎస్ఎన్ కళాశాల కరస్పాండెంట్ చీడే సత్యనారాయణ, ప్రిన్సిపాల్ సంకుమళ్ల సత్యనారాయణ, వడుపు గోపి, బొమ్మదేవర ప్రభాకర్, ఎండీ సలీంఖాన్, నాయకులు గూడూరి ఉమాబాల, ఏఎస్ రాజు, కోడే యుగంధర్, నల్లం రాంబాబు, గాదిరాజు సత్యనారాయణ రాజు, గాదిరాజు రామరాజు, కట్టా రవి, పేరిచర్ల సత్యనారాయణ రాజు, సాగి విజయకృష్ణంరాజు, ముల్లపర్తి స్వామి, అల్లూరి నాగవల్లి, చెల్లబోయిన సూర్య ప్రకాష్, భలే ఏసుబాబు, గెద్దం భాస్కరరావు, మానుకొండ ప్రదీప్, బొచ్చు ధర్మా, మున్సిపల్ ఎంఈ త్రినాథరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ సేవలు

వీరవాసరం: ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా సచివాలయ వ్యవస్థ రూపొందిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం చింతలకోటి గరువులో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బంది ఈ సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ప్రభుత్వ పరంగా ఏ సౌకర్యం పొందాలన్నా, ఏ సంక్షేమం అందుకోవాలన్నా మండల స్థాయి కార్యాలయాలకు వెళ్లనక్కరలేదన్నారు. సచివాలయం దృష్టికి ప్రజా సమస్యలు తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు. తొలుత గ్రామంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు.

డీవైఎఫ్ఐ సావనీర్ విడుదల



డీవైఎఫ్ఐ సావనీర్‌ను విడుదల చేసిన మోషేనురాజు తదితరులు

సాక్షి, భీమవరం: డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువతలో సేవా దృక్పథం పెంచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు అన్నారు. సోమవారం భీమవరంలోని తన కార్యాలయంలో డీవైఎఫ్ఐ సావనీర్ ఆయన విడదల చేసి మాట్లాడారు. డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనూష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ ఉద్యోగాల రిక్రూట్మెంట్ విషయంలో ఉద్యోగ అర్హత గల వారికి వయోపరిమితి పెంచడం అభినందనీయమన్నారు. ఖాళీగాఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, మెగా డీఎస్సీని విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు పి.వాసు, రాపాక రమేష్, కంతేటి వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రత సీఎం జగన్ లక్ష్యం



వీరవాసరం : చింతలకోటి గరువులో మందులు అందజేస్తున్న ప్రభుత్వ విప్ శ్రీనివాస్



కాళ్ల: ఏలూరుపాడులో గర్భిణులకు సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



ఉండి: జగనన్న ఆరోగ్య సురక్ష కిట్‌లు అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వీరవాసరం: ప్రజల ఆరోగ్య భద్రత కోసం సీఎం జగన్ మోహన్‌రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధగా జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం చింతలకోటి గరువులో సోమవారం ఆయన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యులతో పాటుగా పలు కార్పొరేట్ ఆసుపత్రులకు సంబంధించిన ప్రముఖ వైద్యులు కూడా సేవాభావంతో ఈ వైద్య శిబిరాల్లో పాల్గొని ప్రజలకు ఉచితంగా సేవలు అందిస్తున్నారన్నారు. అవసరమైనవారికి ఉచితంగా మందులు ఇస్తున్నట్లు శ్రీనివాస్ వివరించారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ఆరోగ్యానికి భద్రత

కాళ్ళ: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి భద్రతనిస్తుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. కాళ్ళ మండలం ఏలూరుపాడులో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ భూపతిరాజు జగ్గరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భద్రతనిస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా పీవీఎల్ వైద్య శిబిరాన్ని పరిశీలించి, ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోవిడ్ సమయంలో సేవలు అందించిన గ్రామస్థాయి వైద్యులను ఘనంగా సత్కరించారు. ఈ శిబిరంలో గర్భిణులకు సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు,చిన్నావరపు రాంబాబు, ఆకివీడు ఏఎంసీ చైర్మన్ షేక్ హుస్సేన్, మంతెన రామకృష్ణంరాజు, డాక్టర్ పడమటి సుబ్బయ్య, దాట్ల రామభద్రరాజు, పడమటి సతీష్, బంద్రెడ్డి ఆది, సాగిరాజు హరివర్మ, కొండా రమణ, వైద్యులు సీసీల్, సచివాలయ అధికారులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలంతా సురక్షితం

ఉండి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలంతా అనారోగ్య సమస్యల బారిన పడకుండా సురక్షితంగా ఉంటారని ఉండి సర్పంచ్ కమతం సౌజన్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కరిమెరక చంద్రరావు అన్నారు. సోమవారం ఉండి మూడవ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఐసీడీఎస్ నిర్వహించిన స్టాల్ అందరినీ ఆకట్టుకుంది. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డీ మహేశ్వరరావు సందర్శించారు.శిబిరంలో అందుతున్న వైద్య సేవలపై మండల వైద్యాధికారి డాక్టర్ పీ ధర్మతేజ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం ఏర్పాట్లపై సర్పంచ్ కమతం సౌజన్యబెనర్జీని ఆయన అభినందించారు. రూరల్ బ్యాంక్ డైరెక్టర్ కరిమెరక శివనాగరాజు, కమతం బెనర్జీ, సచివాలయ మండల కన్వీనర్ బీ రామకృష్ణ, బడుగు బాలాజీ, మల్లువలస సత్యనారాయణ, కన్నా సాహెబ్, అంగర సునీల్, మండల వైద్యాధికారి డాక్టర్ పీ ధర్మతేజ్, సీహెచ్‌ఓ కృష్ణకుమార్, కమతం బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి

భీమవరం అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు ప్రజలకు సూచించారు. భీమవరం మండలం చినఅమిరం గ్రామంలో సోమవారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం భద్రత కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ జిల్లా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేయించడంతో పాటు నిర్మాణానికి సుమారు రూ.16 కోట్లు విలువ చేసే నాలుగెకరాల భూమిని ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారని గుర్తుచేశారు. అవసరమైతే ఉచితంగా వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకంలో కార్పొరేట్ ఆస్పత్రులలో వైద్యం అందించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరసింహరావు, మాజీ సర్పంచ్ గొట్టుముక్కల సత్యనారాయణ రాజు (ధర్మరాజు), పద్మరాజు, లక్ష్మీపతి రాజు, చిల్లిముంతల శ్రీనివాస్, యండమూరి మహంకాళి, బుంగా నాగేశ్వరరావు, చాపాని శివ గణేష్, మద్దా జాకబ్, సుధీర్, పాము యోహాన్, బొడ్డు పల్లి రాజు, కోమటి రాంబాబు, పెనుమాల నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

భీమవరం(ప్రకాశం చౌక్): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సోమవారం భీమవరం 27, 39 వార్డుల్లో నిర్వహించారు. 800 మందికి వైద్య సేవలు అందించారు. ఉచితంగా పరీక్షలు, మందులు అందజేశారు. 70 మంది మెరుగైన వైద్యం కోసం ఆరోగ్య శ్రీ ఆస్పత్రికి సిఫార్సు చేశారు. ఈ శిబిరాలను మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల పరివేక్షించారు. కార్యక్రమంలో వైద్యులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఉండి: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి మహేశ్వరరావు



భీమవరం అర్బన్: చినఅమిరంలో వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్న నాయకులు



భీమవరం(ప్రకాశం చౌక్): 39 వార్డులో వైద్య సేవలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్యామల

నేడు పాందువ్వలో జగనన్న ఆరోగ్య సురక్ష

ఉండి: ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ఉండి మండలం పాందువ్వలో నిర్వహిస్తున్నట్లు మండలపార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

స్పందనలో 3 అర్జీలు

ఆకివీడు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 3 అర్జీలు అందాయని ఎంపీడీఓ కందుల వాణి చెప్పారు. ఆయా ఫిర్యాదుల సమస్యల్ని సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం బదలాయించామని ఎంపీడీవో పేర్కొన్నారు.





పథకాల ద్వారా పేదలను లక్షాధికారులను చేసిన సీఎం జగన్

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- మహదేవపట్నంలో గడపగడపకు మన ప్రభుత్వం



పథకాల బ్రోచర్లు అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఉండి: పేదలను లక్షాధికారులను చేసిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. సోమవారం ఉండి మండలం మహదేవపట్నం రెండవ సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉపసర్పంచ్ ముదునూరి సుబ్బరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వారు పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేసారు. వారికి ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా, సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయా అంటూ ప్రజలను పీవీఎల్ వివరాలు అడిగారు. రామచంద్రాపురంలో ప్రజలు విన్నవించిన సమస్యలను పరిష్కరిస్తామని పీవీఎల్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అక్కచెల్లెమ్మల గౌరవాన్ని కాపాడుతూ వారి పేరున స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రుణం అందించారన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ వేగేశ్న రాంబాబురాజు, వేగేశ్న వెంకట్రామరాజు, బాలం తులసీ, కడలి శ్రీనివాస్, సుంకర సింగినాయుడు, సుంకర శివ, బలే శేఖర్, కొలాతి రాజు, పస్తుల నారాయణ, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, కరిమెరక శివనాగరాజు, జీ సుందర్‌కుమార్, బీ రామకృష్ణ, బొచ్చా అచ్చారావు, శేషాద్రి శ్రీను, భాస్కరరావు పాల్గొన్నారు.

అన్నపూర్ణ దేవిగా మావుళ్లమ్మ దర్శనం

భీమవరం (ప్రకాశం చౌక్): దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం భీమవరం పట్టణంలోని ఆయా దేవస్థానంలోని అమ్మవార్ల భక్తులతో వివిధ రూపాల్లో దర్శనిమిస్తున్నారు. మావుళ్లమ్మ వారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈఓ యర్రంశెట్టి భద్రజీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. శ్రీరాంపురం లోని జగన్నాథ కనకదుర్గమ్మవార్ని పెయింటర్స్, ఆర్టిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లలితా త్రిపుర సుందరీ దేవిగా, నాచువారి సెంటర్‌లో అమ్మవార్ని ఒంటిఎద్దుబళ్ల సంఘం ఆధ్వర్యంలో అన్నపూర్ణదేవిగా, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి గాయత్రీ దేవిగా, మెంటే వారి తోటలోని విజయ కనకదుర్గా శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి దేవి గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

దసరా విజయీభవ యాత్ర

భీమేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులతో దసరా విజయీభావ యాత్రను శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. రామరాజ భూషణుడుసాహిత్య పరిషత్ కార్యదర్శి చుక్కనశ్రీ, కళా రంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయిలు మాట్లాడారు.



అన్నపూర్ణదేవి అలంకరణలో మావుళ్లమ్మవారు



అన్నపూర్ణదేవిగా నాచువారి సెంటర్ కనకదుర్గమ్మ



లలితా త్రిపుర సుందరీదేవిగా శ్రీరామపురం కనకదుర్గమ్మ



గాయత్రీ దేవిగా మేంటేవారి తోట శ్రీవిజయకనకదుర్గమ్మ

గాయత్రీ దేవి అలంకరణలో పెద్దింటి అమ్మవారు

ఆకివీడు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం అమ్మవారిని గాయత్రీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. లలితా సహస్ర నామ పారాయణం చేశారు. స్థానిక పెద్దింటి అమ్మవారి ఆలయంలో భక్తులు కుంకుమ పూజలు చేశారు. రాజరాజేశ్వరి సహిత మార్కండేయేశ్వరస్వామి ఆలయంలో అలంకరించిన గాయత్రీ దేవి మంత్రం పఠించారు. స్థానిక గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. దుంపగడప, సిద్ధాపురం గేటుల వద్ద, మాదివాడ, గంగానమ్మకోడు వీధిలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. భారీ విద్యుత్ దీపాలంకరణతో అమ్మవారి పందిళ్లు వెలుగొందుతున్నాయి.